# ఒడితల ప్రణవ్ సహకారంతో వాగోడు రామన్నపల్లెలో వీధి ఫ్లడ్ లైట్ల నిర్మాణం

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** గ్రామంలో వెలుగులు నింపిన అభివృద్ధి పనులు ఇల్లందకుంట మండలంలోని వాగోడు రామన్నపల్లె గ్రామంలో భూలక్ష్మి సమీపంలో వీధి ఫ్లడ్ లైట్ల నిర్మాణం జరగింది. ఈ పనులు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ సహకారంతో చేపట్టడం విశేషం. “గ్రామ ప్రజలకు రాత్రివేళ సౌకర్యవంతమైన రహదారి వాతావరణం కల్పించడమే మా లక్ష్యం. ప్రణవ్ గారి సహకారంతో ఈ పని సాఫల్యం సాధించింది,” అని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్త కార్మికుల రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నారపు సాయి, కరట్లపల్లి రాజు, కారింగుల రఘుపతి, లక్ష్మణ్, కారట్లపల్లి శ్రీను, గోపి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేటలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల కీలక సమావేశం

**వ్యాపారుల సహకారం అనివార్యం**
**ట్రాఫిక్ నియంత్రణకు వ్యాపారులు సహకరించాలి డీఎస్పీ సుంకర మురళీమోహన్**



**సామాన్యుడి అస్త్రం** కొత్తపేట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా గారి ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మరియు పండుగల సీజన్‌కు సంబంధించిన నిబంధనలపై పోలీసులు కీలక సూచనలు చేశారు. ?సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అన్ని వ్యాపార సముదాయాలు, దుకాణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలని పోలీసులు కోరారు. ముఖ్యంగా, దొంగతనాలకు అవకాశం ఉన్న ఐరన్ స్క్రాప్ షాపుల యజమానులు కెమెరా ఫుటేజ్ కనీసం రెండు నెలల పాటు బ్యాకప్ ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. ?ట్రాఫిక్ నియంత్రణలో భాగం కావాలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నందున, వ్యాపారులు తమ షాపుల ముందు రోడ్డును ఆక్రమించకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డీఎస్పీ సూచించారు. వ్యాపారుల సహకారంతో ట్రాఫిక్ సమస్యను అదుపులోకి తీసుకురావాలని పోలీసులు ఆకాంక్షించారు. ?బాణాసంచా విక్రయాలపై కఠిన నిబంధనలు పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, బాణాసంచా విక్రయించేవారు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని పోలీసులు ఆదేశించారు. అనుమతులు లేకుండా షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా, బాణాసంచా షాపుల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.?ఈ సమావేశం ద్వారా వ్యాపార వర్గాల సహకారంతో కొత్తపేటలో శాంతిభద్రతలను పటిష్టం చేయాలని పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# టిడబ్ల్యూజెఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించిన గోలి శ్రీనివాస్ రెడ్డి:

**సామాన్యుడి అస్త్రం కల్వకుర్తి :** టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలను ఉద్దేశించి రూపొందించిన ప్రచార కరపత్రాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐకమత్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వ పాలకులు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి మహాసభల సమన్వయ కమిటీ చైర్మన్ యూనూస్, టి డబ్ల్యూజెఎఫ్ ఆమనగల్లు బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్. గౌరవ అధ్యక్షులు ఆర్ నరసింహా, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



**సామాజిక కార్యకర్త గాజంగి వీరన్న కమిషనర్ కి వినతి పత్రం**

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణా కాలనీ ( 27వ వార్డ్ ) లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారించాలని కోరుతూ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు సామాజిక కార్యకర్త,కృష్ణా కాలనీ నివాసి గాజంగి వీరన్న వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ జమ్మికుంటలోని కృష్ణా కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని,కాలనీ వాసులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.కనకయ్య మేస్త్రి ఇంటి వద్ద ఉండే డ్రైనేజీ మీదగల కల్వర్టు డ్యామేజ్ అయిందని దీంతో మురుగు నీరు రోడ్డు పైకి చేరుతుండటంతో కాలనీ వాసులకు సమస్యగా మారిందన్నారు. వర్షాలు పడుతుండటంతో విషజ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.కాలనీలో వాహనదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొని కిందపడిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. రోడ్డుకు ఒకే వేపు డ్రైనేజీ ఉండటంతోనే సమస్య తలెత్తుతుందని, కనకయ్య మేస్త్రి ఇంటి నుండి రెండు వైపులా కాలనీ లో కొత్త డ్రైనేజీ లను నిర్మించాలని,అలాగే కాలనీలో పిచ్చిమొక్కలను తొలగించాలని కోరారు.2021 సంవత్సరంలో పదవ నెలలో మిషన్ భగీరథ నీళ్ళను ఇవ్వడం జరిగిందని,కానీ నల్ల బిల్లు మాత్రం 2019 సంవత్సరం నుండి కట్టాలంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.వారి వెంట కాలని వాసులు చందనాల జయ రాములు,కురిమిండ్ల కనకయ్య మేస్త్రి,మూల హరీష్, కురిమిండ్ల అశోక్ తదితరులు ఉన్నారు

## మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



**సామాన్యుడి అస్త్రంపెగడపల్లి :** పెగడపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాబోవు కారీపు పంట వరి ధాన్య కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ముందు జాగ్రత్తగా సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏడిఏ రామచంద్రం, ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి వైస్ చైర్మన్ సత్తిరెడ్డి డైరెక్టర్లు చెట్ల కిషన్ విజయభాస్కర్ మేకల మల్లయ్య శ్రీకాంత్ రెడ్డి శ్రీరామ్ అంజయ్య లింగంపల్లి మహేష్ అడుప తిరుపతి దేశెట్టి లక్ష్మీరాజ్యం బాలసాని శ్రీనివాస్ మన్నే గంగరాజు తౌటు లావణ్య అజ్మీర అంజి నాయక్ కర్ర భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు





**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లందకుంట “అపర అయోధ్య” శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టి కొట్టుట అనంతరం పల్లకిలో మాడ వీధుల గుండా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, కమిటీ సభ్యులు పరమేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, మల్లేష్, ఆలయ సిబ్బంది మోహన్, రమేష్, మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్ స్వరన్ రెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## ఘనంగా ఒడితల రాజేశ్వరరావు జయంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** మాజీ రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ ఒడితల రాజేశ్వరరావు జయంతి వేడుకలు సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఘనంగా నిర్వహించారు. రాజేశ్వరరావు విగ్రహానికి మాజీ మండల అధ్యక్షుడు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, “రాజేశ్వరరావు నిబద్ధత గల నాయకుడు. ప్రజల సేవకే తన జీవితం అంకితం చేశారు. అలాంటి మహానుభావుడి సేవలను తరతరాలు గుర్తుంచుకోవాలి” అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఆలయ ధర్మకర్తలు పరమేష్, మల్లేష్, కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన తుప్పత్తి స్వామికి 33000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** హుజరాబాద్ మండల పరిధిలోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామానికి చెందిన మేకల ఓదెలు సన్నాఫ్ కొమురయ్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు, చెక్కును అందుకున్న మేకల ఓదెలు మాట్లాడుతూ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ చెరువుతోనే నాకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి ఇంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుకుటి విష్ణు మారపల్లి రాకేష్ పంజాల అరవింద్ రాచపల్లి ఓదెలు మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

